కరీంనగర్ సూర్య
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల
శుక్రవారం 08 డిసెంబర్ 2023 8 పేజీలు



# రేవంత్‌రెడ్డి క్యాబినెట్‌లో... దుద్దిళ్ల... పొన్నం...





- పూర్వ కరీంనగర్ జిల్లా నుండి ఇద్దరికి అవకాశం..
- మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన దుద్దిళ్ల శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్



సూర్య కరీంనగర్ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర నూతన ప్రభుత్వంలో పూర్వ కరీంనగర్ జిల్లా నుండి ఇద్దరికి మంత్రులుగా అవకాశం దక్కింది. గురువారం కొలువు తీరిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్‌లో మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు, హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన శ్రీధర్ బాబు పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గ ఎమ్మెల్యేగా 1999, 2004, 2009, 2018, 2023 ఎమ్మెల్యేగా గెలుపొందారు. గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవం కలిగివుంది. అలాగే గౌడ సామాజిక వర్గానికి చెందిన పొన్నం ప్రభాకర్ గతంలో ఎంపీగా, మర్క్ఫెడ్ ఛైర్మన్‌గా పని చేసినారు. కరీంనగర్ పట్టణానికి చెందిన పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నుండి పోటీ చేసి మొదటిసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు.

## ప్రజాసేవకు అంకితం "దుద్దిళ్ల " కుటుంబం

### - తండ్రి బాటలో తనయుడు - మంత్రిగా శ్రీధర్ బాబు ప్రమాణ స్వీకారం

సూర్య మంథని



తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాష్ట్ర మంత్రిగా శ్రీధర్ బాబు ప్రమాణ స్వీకారం చేశారు. 1969లో కాటారం మండలం ధన్వాడ గ్రామంలో దుద్దిల్ల శ్రీపాదరావు - జయమ్మలకు జన్మించిన శ్రీధర్ బాబు న్యాయవాద విద్యలో ఉత్తీర్ణత సాధించి ఉమ్మడి రాష్ట్ర హైకోర్టులో న్యాయవాదిగా పని చేశారు. తండ్రి దివంగత శ్రీపాదరావు మాజీ స్పీకర్ హత్యానంతరం రాజకీయ ప్రవేశం చేశారు. ఎమ్మెల్యేగా 1999 లో మంథని ఎమ్మెల్యేగా తొలిసారిగా ఎన్నికయ్యారు. వరుసగా 2004 ,2009, 2018-2023లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2004 - 2006 వరకు తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యుడుగా, 2004 - 2008 వరకు ప్రభుత్వ విప్‌గా, 2009 - 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంత్రిగా, 2018 ఎన్నికల్లో తిరిగి మంథని ఎమ్మెల్యేగా,2023 లో అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా వ్యవహరించారు., తిరిగి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 5వ సారి ఘన విజయం సాధించినారు. 2009లో అప్పటి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్ర మంత్రిగా పనిచేసిన శ్రీధర్ బాబు అనంతరం రాజశేఖర్ రెడ్డి మరణించిన తర్వాత రోశయ్య మంత్రివర్గంలో, కిరణ్ కుమార్ రెడ్డి మంత్రివర్గంలో మంత్రిగా పనిచేశారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు.అతని భార్య శైలజ రామయ్యర్ (ఐఏఎస్), (మిగతా 2లో)



## కాంగ్రెస్ ఓటమికి కారకులు ఎవరు...?

### - గాలి ఉన్న ఓటమి ఎందుకు...?
### - కట్టప్పలను గుర్తించలేకపోయారా

సూర్య హుజురాబాద్

రాష్ట్రమంతా కాంగ్రెస్ పార్టీ కి అనుకూల గాలి. వీసిన హుజురాబాద్ లో పార్టీ ఓటమికి కారణాలేమిటి అని....? కారకులు ఎవరని....? పార్టీలో సర్వత్ర చర్చ జరుగుతుంది, 1972 తర్వాత ఒక్కసారి కూడా హుజురాబాద్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించలేకపోయింది. 1972లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వొడితెల రాజేశ్వరరావు విజయం సాధించారు. తర్వాత కాలంలో ఏ ఒక్క సారి కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించలేదు. 1989లో మాత్రం కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థి కేతిరి సాయి రెడ్డి మాత్రం అప్పటి టిడిపి అభ్యర్థి దుగ్గిరాల వెంకట్రావు , కాంగ్రెస్ అభ్యర్థి వొడితెల రాజేశ్వరరావు లపై విజయం సాధించారు, తరువాత హుజురా బాద్ నియోజకవర్గం నుండి పోటీ చేసిన (మిగతా 2లో)

# కాంగ్రెస్ ఓటమికి కారకులు ఎవరు...?

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ ఏ అభ్యర్థి కూడా విజయం సాధించలేదు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న కాలంలో కొంత కాంగ్రెస్ పార్టీ పరిస్థితి మెరుగ్గా ఉండేది. తర్వాత కాలంలో పూర్తిగా కాంగ్రెస్ పార్టీ పరిస్థితి దయనీయంగా తయార యింది. కాంగ్రెస్ పార్టీలో నాయకు డనేవాడు లేకపోయేసరికి పార్టీ ఓటు బ్యాంకు ఉన్నప్పటికీ , కార్యకర్తలు చెల్లాచెదురై వేరువేరు పార్టీలో చేరిపోయారు. 2018 లో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన పాడి కౌశిక్ రెడ్డి కి మాత్రం 63 వేల ఓట్లు వచ్చాయి. 2021 లో జరిగిన ఉప ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరఫున డాక్టర్ బల్మూరి వెంకట్ నర్సింగరావు పోటీ చేయగా కేవలం 3000 కోట్లను మాత్రమే సంపాదించి డిపాజిట్ కోల్పోయింది . తర్వాత కాలంలో బల్మూరి హుజురాబాద్ నియోజకవర్గం అంతా తిరిగారు. కర్ణాటక ఎన్నికల ఫలితాల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి జోష్ వచ్చింది. అనుకోని విధంగా సింగపూర్ రాజేశ్వరరావు మనవడు ప్రణవ్ బాబు టికెట్ తీసుకోవడంతో నియోజకవర్గం లో కాంగ్రెస్ కార్యకర్తలంతా ఈసారి హుజురా బాద్ లో కాంగ్రెస్ విజయం సాధిస్తుం దని భావించారు. ప్రణవ్ బాబుకు టికెట్ రావడ ంతో వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరి ఆయనకు మద్దతు పలికారు. ప్రజల్లో కూడా మార్పు రావాలనే ఆలోచన రావడంతో హుజురాబాద్ లో కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యం అని కార్యకర్తలు భావించారు. యువకుడైన ప్రణవ్ బాబు నియోజకవర్గం లో పర్యటించినప్పటికీ విజయం మాత్రం దరిదాపులకు వచ్చి దూరం అయింది. హుజురాబాద్లో కాంగ్రెస్ పార్టీ ఓటమికి కారణం ఏమిటని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. కొంతమంది నాయకులు సరిగా పనిచేయకపోవడం, అభ్యర్థి సైతం కొంతమందిని నమ్మినప్పటికీ వారు పనిచేయకపోవడం, పూర్తిస్థాయిలో కార్యకర్తలు లేకపోవడం, ఉన్నవారు సొంత లాభం చూసుకోవడం లాంటి వాటి వల్ల నష్టం జరిగిందని అనుకుంటున్నారు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో ఉన్న అభిమానాన్ని అనుకున్న స్థాయిలో ఓట్లుగా మలుచుకో లేకపోవడం వల్ల నష్టం జరిగింది కార్యకర్తలు అంటున్నారు. పార్టీలో ఉన్న కట్టప్పలను గుర్తించాలని కార్యకర్తలు కోరుతున్నారు, ఏది ఏమైనా 1972 తర్వాత కాంగ్రెస్కు అవకాశం వచ్చినప్పటికీ చేజారి పోవడం పట్ల కాంగ్రెస్ అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు.

## ఘనంగా రాజ్యసభ సభ్యుని జన్మదిన వేడుకలు

సూర్య బోయినపల్లి



బోయినపల్లి మండల కేంద్రంలో పాటు కొదురుపాక నీలోజిపల్లి లో రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బోయినపల్లిలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య ఆధ్వర్యంలో మొక్కలు నాటి కేక్ కట్ చేశారు కొదురుపాక, నీలోజిపల్లిలో మొక్కలు నాటి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి కత్తెరపాక ఉమ కొండయ్య మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా మొక్క నాటి కార్యక్రమాన్ని చేపట్టి ఐదు సంవత్సరాలు అవుతుందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. సంతోష్ కుమార్ నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య, రైతుబంధు సమితి అధ్యక్షులు కొనుకటి లచ్చిరెడ్డి ,వైస్ ఎంపీపీ కొనకటి నాగయ్య, జిల్లా బిఆర్ఎస్ నాయకులు అనుముల భాస్కర్, సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిక్కాల సుధాకర్ రావు,నాయకులు గుంటి శంకర్, కొండం నారాయణరెడ్డి, తదితరులు ఉన్నారు.

## ఆరు గ్యారెంటీలను వంద శాతం అమలు

సూర్య బోయినపల్లి



కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వంద శాతం అమలు చేస్తుందనీ కాంగ్రెస్ నాయకులు సాన సత్యం తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులుగా మేడిపల్లి సత్యం గెలిపించిన ప్రజలందరికీ రుణపడి ఉంటామని ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి ఆరు గ్యారెంటీలు పథకం అందేలా మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతామని అదేవిధంగా మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని కాంగ్రెస్ నాయకులు సాన సత్యం తెలిపారు.

## టీ ఆర్ టీ ఎఫ్ జగిత్యాల జిల్లా శాఖ ఏకగ్రీవ ఎన్నిక

సూర్య జగిత్యాల

తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా శాఖ కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికలలో జిల్లా అధ్యక్షులుగా తుంగూరి సురేష్, ప్రధాన కార్యదర్శిగా గుర్రం శ్రీనివాస్ గౌడ్ లు ఎన్నికైనారు. వీరితో పాటు తూడూరి సతీష్ గౌడ్, గజబీంకార్ గోవర్ధన్, బొల్లె చిన్నయ్య, నాయిని విజయానందరావు, భీమ పవన్ కుమార్, జంగ గంగాధర్, బేతి సాయికృష్ణ, దాసరి భీమన్న తదితర 20 వుంది రాష్ట్ర కౌన్సిలర్లుగా, 20 మంది జిల్లా కార్య వర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ ఎన్నికల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా, ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర ప్రధాన కార్వదర్శి కటకం రమేష్, ఎన్నికల అధికారిగా నిజామాబాద్ జిల్లా బాధ్యులు చౌడారపు రాంప్రసాద్ వ్యవహరించారు .ఈ సందర్భముగా కటకం రమేష్ మాట్లాడుతూ నూతనంగా రాష్ట్ర ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ, ఉపాధ్యాయ లోకానికి మీ సంపూర్ణ మద్దతు కావాలని కోరారు. పాఠశాల విద్యకు బడ్జెట్లో 15% శాతం కేటాయించాలని, పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకుంటున్న ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా, రాష్ట్ర బాధ్యులు, మండల శాఖల అధ్యక్ష ప్రధానకార్యదర్శిలు పాల్గొనారు .

## సచివాలయంలో మీడియా పాయింట్ ఏర్పాటు పై జర్నలిస్టుల హర్షం

**- జర్నలిస్టులు హక్కులు సంరక్షించాలంటు విజ్ఞప్తి**

సూర్య,రాయికల్

రాయికల్ పట్టణంలోని శివాజీ రెడ్డి గార్డెన్ లో ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ నూతన ప్రభుత్వం రాష్ట్ర సచివాలయంలో మీడియా పాయింట్ ఏర్పాటు చేసి,సామాన్యులకు సైతం అనుమతి కల్పించడం, ప్రగతి భవన్ ను అంబేద్కర్ భవన్ గా మార్చి ప్రజాదర్బార్ నిర్వహిస్తానని ప్రకటించడం పట్ల ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ అభినందనలు తెలుపుతున్నదని అన్నారు. ప్రజలకు,ప్రభుత్వాలకు వారధిగా నిలిచే మీడియా పత్రికా మాధ్యమాలు గత తొమ్మిది సంవత్సరాలుగా అనేక నియంతృత్వానికి లోనయ్యాయని,కనీసం ప్రభుత్వపరంగా వచ్చే ప్రకటనలు కూడా నోచుకోలేని సందర్భాలు అనేకం చూసాం అన్నారు. పేపర్లకు ప్రకటనలు ఇవ్వకుండా ఆర్థికంగా దెబ్బతీసే ప్రయత్నం జరిగిందని, రేవంత్ రెడ్డి సమక్షంలో ఏర్పాటు అయ్యే ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, ప్రభుత్వ పథకాలలో జర్నలిస్టులకు ప్రత్యేక కోటా కేటాయించాలని,చిన్న పేపర్లు పెద్ద పేపర్లను వివక్ష చూపకుండా ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ ఇవ్వాలని,జర్నలిస్టుల సంరక్షణ కోసం రక్షణ చట్టాలు ఏర్పాటు చేయాలని వారు అన్నారు. జర్నలిస్టుల పై అక్రమంగా పెట్టిన కేసుల పరిశీలనకు,హైకోర్టు జడ్జి బృందంతో విచారణ జరిపించి జర్నలిస్టులు బలి కాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి,ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కడ కుంట్ల జగదీశ్వర్,జగిత్యాల జిల్లా అధ్యక్షులు కళ్ళెం శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యులు చింతకుంట సాయికుమార్,మండల అధ్యక్షులు ఇమ్మడి విజయ్,కోశాధికారి గంట్యాల ప్రవీణ్,దుగ్యాల రమపతి రావు,శంకర్,ఎండీ షాకిర్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవకు అంకితం "దుద్దిళ్ల" కుటుంబం

(మొదటి పేజీ తరువాయి)

ఇద్దరు పిల్లలు ఉన్నారు. శ్రీధర్ బాబు మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మంథని నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకుంటున్నారు.

## నేడు మండలానికి వొడితల ప్రణవ్ రాక

సూర్య, వీణవంక

కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ శుక్రవారం వీణవంక మండలానికి రానున్నారని వీణవంక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం వీణవంక మండలం చల్లూరు గ్రామంలో శ్రీ స్వర్ణలత గార్డెన్స్ లో శ్రీధర్ రెడ్డి - హారిక వివాహ వేడుక కార్యక్రమంలో పాల్గొంటారని, కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని తెలిపారు.

## మంథని పట్టణ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబురాలు

సూర్య మంథని



మంథని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఎన్నికై, ఈరోజు ఆర్థిక మంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా, మంథని పట్టణ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో, టపాసులు పేల్చి మంథని చౌరస్తా లో సంబురాలు చేశారు.. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజక వర్గం ఇంఛార్జి బండ. కిషోర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేల్పుల రాజు, పట్టణ యూత్ అధ్యక్షులు పెంటర్రాజు, యూత్ నాయకులు నూకల కమల్,పెరుగుసతీష్,బూడిద రంజిత్,,రాధారపు నితీష్,జంజర్ల శైలేంద్ర, పంచిక దేవేందర్, పుష్కర్, రాజు, వినయ్,విజయ్,నారెడ్లఒదెలు, రగం శ్రీను , రాకేష్, భాస్కర్, రాజేష్ ,ప్రభాస్, అరుణ్, ఈశ్వర్ రెడ్డి, ఆకాష్ యూత్ నాయకులు పాల్గొన్నారు..

## సీఎం ప్రమాణ స్వీకారానికి బయలుదేరిన నాయకులు

సూర్య మేడిపల్లి/బీమారం

మేడిపల్లి, బీమారం రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ లు ఏనుగు రమేష్ రెడ్డి,సింగిరెడ్డి నరేష్ రెడ్డి ల ఆధ్వర్యంలో గురువారం రోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హైదరాబాద్ లోని ఎల్ బీ స్టేడియం లో జరిగే ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి పలువురు మంత్రుల ప్రమాణ స్వీకార కార్ర్యమానికి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా ఎల్ బీ స్టేడియంలో వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను కలిసి అభినందనలు తెలియ జేశారు. అనంతరం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని తిలకించారు. ఈకార్యక్రమంలో నాయకులు ఊరుమడ్ల లక్ష్మన్, నీరటి మల్లేశం,దుంపేట లక్ష్మి నర్సయ్య,పుప్పాల కొమురయ్య,ఎం డీ సయ్యద్, దాసరి గణేష్,మిట్టపెల్లీ రాజారెడ్డి,మొగుళ్ళ మధు,బొడ్డు దామోదర్,తుణికి ఆదిరెడ్డి, కారుకురి శ్రీనివాస్,బొప్పర తిరుపతి,మార్గం నర్సారెడ్డి,శ్రీపతి దామోదర్,బద్దం రాజేందర్ రెడ్డి,ఉరుమడ్ల నర్సయ్య,దాసరి శంకర్, చేపూరి నాగరాజు, తేలు నరేష్,బాషా బాయ్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగిత్యాలలో కుక్కల బెడద

సూర్య జగిత్యాల

జగిత్యాల జిల్లా కేంద్రం లోని కృష్ణానగర్ బైపాస్ రోడ్డులో కుక్కల బెడద తో నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బైపాస్ రోడ్ కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. నిత్యం ప్రజలు, కాలనీ వాసులు పనుల నిమిత్తం బయటికి వెళ్ళినపుడు కుక్కలు దాడులు చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలకు కాలినడకన వెళ్తున్న చిన్నారులకు ఎక్కువ ప్రమాదం పొంచి ఉందని ఆందోళనకు గురవుతున్నారు. అధికారులు స్పందించి కుక్కల బెడదను అరికట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## రేవంత్ కు సీఎం పొన్నం కు మంత్రి

# పదవి పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు

**సూర్య చిగురు మామిడి...**

చిగురుమామిడి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి తో పాటు హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మండల కేంద్రంలో బానసంచ పేల్చి స్వీట్లు పంపిణీ చేసి పెద్ద ఎత్తున సంబరాలు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అనంతరం కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీ పథకాల పైన తొలి సంతకం చేసిన ముఖ్యమంత్రి కి ఈ ప్రాంత ప్రజల కొరకు



నిరంతరం పనిచేసే జననేత మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన పున్నం ప్రభాకర్కు ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల పేదవర్గాలకు బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు అన్ని అందించేందుకు ముందు ఉంటామని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా ఉపాధ్యాయులు ఓరుగంటి భారతి దేవి మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి షాబుద్దీన్ సుందరగిరి గ్రామ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జిల్లల రమేష్ సోషల్ మీడియా కన్వీనర్ బోయిన వేణు గోపాల్ వడియాల సంతోష్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు శివకుమార్ ఎలగందుల లక్ష్మణ్ వరియాల సుధాకర్ రెడ్డి కొండాపురం గ్రామ అధ్యక్షుడు పూతరేణి రాజు యూత్ గ్రామ అధ్యక్షుడు వర్కులు శివకుమార్ కవ్వంపల్లి సంజీవ్ వివిధ గ్రామాల నుండి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైన కోరా విద్యార్థులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

డిసెంబర్ 6వ, 7వ తేదిల్లో కరీంనగర్ జిల్లా కొత్తపెల్లి ఆల్ఫోర్స్ ఈ-టెక్నోలో జరిగిన ఉమ్మడిజిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ హ్యాండ్‌బాల్ పోటిల్లో నగరంలోని కోరా ఉన్నత పాఠశాల విద్యార్థులు సాయిశ్రీజ, సాయి శరణ్య, శ్రీహిత అండర్ -14 జిల్లా పోటిల్లో పాల్గొని ప్రతిభ కనబరిచి సాయికరణ్య, శ్రీహిత రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటిలకు ఎంపికయ్యారు.ఎంపికైన విద్యార్థినులను పాఠశాల యాజమాన్య%శీ% చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, హరిక్రిష్ణ, సంతోష్ రెడ్డి పుష్పగుచ్చం ఇచ్చి విద్యార్థులను తగిన శిక్షన ఇచ్చిన 'పి.ఇ.టి దుర్గరాజుని పాఠశాల యాజమాన్యం అభినందించారు.సింహాచలం హరికృష్ణ మాట్లాడుతూ విధార్థులు చదువుతో పాటు ఆటల్లో కూడా ప్రతిభ కనబరిచి మంచి ఉన్నతా స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

## ఘనంగా అయ్యప్ప పడిపూజ

**సూర్య - మానకొండూర్ :**

మానకొండూరు మండలం శ్రీనివాస్ నగర్ గ్రామంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా జగ్గయ్యపల్లి ఎంపిటిసి ఎరవేణి రామాంజనేయులు గృహంలో గురువారం మహా పడిపూజ మహోత్సవమును అంగరంగ వైభవంగా గురు స్వామి తోట శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. 18 మెట్లను ఏర్పాటుచేసి 18 జ్యోతులను వెలిగించారు. స్వామి శరణం - అయ్యప్ప శరణం, శరణం అయ్యప్ప, స్వామి - శరణం అయ్యప్ప,అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో మార్మోగింది. ఈ మహా పడిపూజ మహోత్సవానికి పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు ,భక్తులు ,పాల్గొని అయ్యప్ప నామస్మరణ, భజన పాటలు, భక్తి గీతాలు ఆలపించారు.కన్నె స్వాములు నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజయ్య, అయ్యప్ప స్వాములు బొల్లం శ్రీనివాస్, కిట్టు, శంకర్, ప్రవీణ్, చందర్, కన్నె స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు..



## నియోజకవర్గ ప్రతినిధిగా శాతరాజు యాదగిరి

**సూర్య - మానకొండూర్ :**



భారత రాష్ట్ర సమితి పార్టీ మానకొండూర్ నియోజకవర్గ అధికార ప్రతినిధిగా, మానకొండూరు మండలం కొండపల్కల గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు శాతరాజు యాదగిరి గురువారం బాధ్యతలు చేపట్టారు.బారాస పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు శాతరాజు యాదగిరికి తన నివాసంలో నియామక పత్రాన్ని అందజేశారు. జడ్పిటిసి శేఖర్ గౌడ్, మానకొండూర్ సర్పంచ్ రోడ్డ పృథ్వీరాజ్, ఉప సర్పంచ్ నెల్లి మురళి,గుర్రం కిరణ్ గౌడ్, దండ బోయిన శేఖర్, దండు రాములు, రుద్రారం అశోక్, పిండిసందీప్, కొట్టె రఘు, తదితరులు శాతరాజు యాదగిరి నియామక పట్ల హర్షం వ్యక్తం చేశారు..



## పదవి విరమణ పొందిన హెూంగార్డ్ కు ఘనసన్మానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ కమిషనరేట్ లోని హుజురాబాద్ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న హెూంగార్డ్ ఎ. రఘునాథ్ రెడ్డి, హెచ్.జి. నంబర్ 507 గురువారంనాడు పదవి విరమణ పొందారు. విధుల పట్ల అంకిత భావంతో పోలీస్ శాఖకి సేవలందించి ఎటువంటి రిమార్క్ లేకుండా పదవి విరమణ పొందినందుకు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ప్రత్యేకంగా అభినందించి, పూల మాల వేసి, శాలువాతో సత్కరించారు. పోలీస్ వెల్ఫేర్ ఫండ్ నుండి ఐదు వేల రూపాయల చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏసిపి (ఏ.ఆర్.) ప్రతాప్, రజనీకాంత్ (ఆర్.ఐ., హెూమ్ గార్డ్స్), ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకార మహెూత్సవానికి తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

**సూర్య చిగురు మామిడి**

చిగురు మామిడి మండలం నుండి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు హైదరాబాద్ ఎల్.బి స్టేడియంలో జరిగిన ప్రజా ప్రభుత్వ ప్రమాణ స్వీకార మహెూత్సవానికి కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ మాట్లాడుతూ పదేళ్ల నియంత పాలనకు చరమగీతం పాడి ప్రజా స్వామ్యయుత ప్రభుత్వాన్ని తీసుకువచ్చిన తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. తరలివెళ్లిన వారిలో జిల్లా ప్రధానకార్యదర్శి చిటుమల్ల రవీందర్, జిల్లా అధికారప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, డిసిసి అధికారప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత నాయకులు గునుకుల రాజేశ్వర్ రెడ్డి, పూల లచ్చిరెడ్డి, పోటు మల్లారెడ్డి, పెసరి శ్రీనివాస్, పోలు శ్రీనివాస్, బుర్ర శ్రీనివాస్, బెజ్జంకి అంజయ్య, అనువోజు బాలకృష్ణ చారి, మహమ్మద్ షారూఖ్, జిల్లెల్ల భగవాన్ ప్రసాద్, గుజ్జుల రాజు తదితరులున్నారు.





## భక్తిశ్రద్ధలతో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని బిలివర్ చర్చి నందు నియోజకవర్గములోని పాస్టర్స్ ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రిస్మస్ అంటేనే ప్రేమను పంచడం అని, క్రీస్తు మార్గంలో ప్రజలు మంచి, ముక్తి మార్గంలో వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ టి. జాషువా, జి. నవీన్, సత్యరాజు, డి. విక్టర్ పాల్, జాన్ పాల్, పౌలు, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వంట గ్యాస్ రాయితీ కోసం కేవైసీ చేసుకోవాలి

**సూర్య, హుజురాబాద్**

ప్రధాన మంత్రి ఉజ్వల యోజన (పిఎంయువై )ద్వారా ఉచిత వంట గ్యాస్ పొందిన లబ్దిదారులు సిలిండర్ రాయితీ పొందేందుకు విధిగా ఆధార్ బయోమెట్రిక్ తాము కనెక్షన్లు పొందిన డీలర్ల ద్వారా నమోదు చేసుకోవాలని తెలంగాణ ఎల్పీజీ డీలర్ల మీడియా ఇంచార్జీ పివి మదన్ మోహన్ అన్నారు. గురువారం ఆయన హుజురాబాద్ లో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లబ్దిదారులకు ఆధార్ కేవైసీ అంశాన్ని తప్పని సరి చేసిందని, ప్రభుత్వ రాయితీ కొరకు విధిగా బయోమెట్రిక్ విధానాన్ని కస్టమర్లు డిసెంబరు 31 లోగా పొందాలని కోరారు. లేని యెడల ప్రభత్వ రాయితీ పొందేందుకు అనర్హులుగా పరిగణలోకి తీసుకుంటారని ఆయన తెలిపారు. పియంయువై లబ్ధిదారులు కేవైసీ చేసుకోవడం ద్వారా సహకరించాలని ఆయన కోరారు.

## ఎల్లమ్మ దేవాలయంలో చోరీ..

**సూర్య ఇల్లందకుంట**

మండలంలోని సిరిసేడు గ్రామములోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం లో బుధవారం రాత్రి చోరీ జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గీతా కార్మికులు గురువారం ఉదయం ఎల్లమ్మ దేవాలయం వద్దకు వెళ్లే సరికి గుర్తు తెలియని వ్యక్తులు తలుపులు పగుల గొట్టి, అమ్మ వారి హుండీ, ముక్కు పుడకా, మేడలో హారం, ఎత్తుకెళ్లినట్లు తెలిపారు.. సుమారు వాటి విలువ 30, వేల ఉన్నట్లు పేర్కొన్నారు.. గౌడ సంఘం అధ్యక్షులు దేశిని మహేష్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ రాజ్ కుమార్ పేర్కొన్నారు..

## బాణాసంచా కాల్చి...కాంగ్రెస్ నాయకుల సంబరాలు

**సూర్య, సెంటినరీ కాలనీ 06 :**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి మరియు ఆర్థిక శాఖ మంత్రిగా దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా రామగిరి మండలం సెంటినరీ కాలనీ లో కాంగ్రెస్ నాయకులు బాణాసంచా కాల్చి స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. రాబోయే రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా తెలంగాణ ను అమరవీరుల ఆశయ స్ఫూర్తితో నడిపించాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి, మాజీ ఎంపీపీ నీరజ తులసి రామ్, రామగిరి మండల ప్రచార కమిటీ చైర్మన్ ముస్త్యాల శ్రీనివాస్, ఐఎన్టియుసి అసంఘటిత జిల్లా సెక్రటరీ బండ కిరణ్ రెడ్డి, అసంఘటిత కార్మికుల మండల అధ్యక్షుడు ఉడత శంకర్, సెంటనరీ కాలనీ పట్టణ శాఖ అధ్యక్షులు కాటం సత్యం, గ్రామ శాఖ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, రామగిరి సోషల్ మీడియా సిద్ధ మురళీకృష్ణ, మంథని నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు మోత్కూరి అవినాష్ గౌడ్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు మోత్కూర్ నవీన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్ధం రామనారాయణ, తాటి సతీష్, గాజుల భూమయ్య, గుగులోత్ ప్రవీణ్, మేకల మారుతి, పర్షవేణి సమ్మయ్య, మోత్కూరు సారయ్య, లక్ష్మణ్, బూస వెంకటరమణ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఏఐటీయూసీ యూనియన్ గెలుపుతోనే సింగరేణి మనుగడ సాధ్యం

## -యూనియన్ జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్ కుమార్

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ యూనియన్ గెలుపుతోనే సింగరేణి మనుగడ సాధ్యం అవుతుందని యూనియన్ జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్ కుమార్ అన్నారు. ఏపిఎ డివిజన్ అడ్రియాల గనిలో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ గేట్ మీటింగ్ కి ముఖ్య అతిథులుగా యూనియన్ జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్ కుమార్, సెంట్రల్ సెక్రటరీలు ప్రకాష్, జూపాక రామచందర్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవీరావు, ఆర్జీ-3 బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఆర్.సి రెడ్డి, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ సమ్మయ్య లు హాజరై మాట్లాడారు. సింగరేణి సంస్థలో ప్రస్తుతం ప్రతి కార్మికుడు అనుభవిస్తున్న హక్కులు ఏఐటియుసి పోరాటాల వల్లనే సాధ్యం అయ్యాయి అని గుర్తుచేశారు. ఇన్ని సంవత్సరాలు టీబీజీకేఎస్ నాయకులు యాజమాన్యంతో కుమ్మక్కై లాభాలలో ఉన్న సింగరేణి సంస్థను రాష్ట్ర ప్రభుత్వానికి దారాదత్తం చేసి కార్మికులకు అన్యాయం చేశారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా సింగరేణి కార్మికులు ఈ నిరంకుశ పాలన నుండి విముక్తి కోసం రానున్న గుర్తింపు సంఘం ఎన్నికలలో ఏఐటీయూసీ యూనియన్ ని గెలిపించాలని కోరారు.



సింగరేణి సంస్థలో ఏ హక్కులు సాధించాలన్న, సింగరేణి కి భవిష్యత్తు ఉండాలన్నా కార్మికులు తమ స్వాభిమానంతో ఉండాలన్న ఏఐటీయూసీ ని సింగరేణిలో గెలిపించుకోవాలని అన్నారు. అడ్రియాల గనిలో సూపర్వైజర్లకి మరియు టెక్నీషియాన్ లకి వెబ్ కౌన్సిలింగ్ ద్వారా ఓపెన్ కాస్ట్ లకి పంపించాలన్న, జనరల్ మజ్దూర్ లను ఓసీపీలకి పంపించాలన్న, కార్మికులకు ప్రాజెక్టు అలవెన్స్ ఇప్పంచాలన్న ఏఐటీయూసీ గెలుపు తోనే సాధ్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ రవికుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు మర్ధ కిరణ్ కుమార్, రాజేష్, ఏ ఎల్ పి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కుమారస్వామి, ఏ ఎల్ పి అడ్వైజర్ అమిత్ ఆలీ, ఏరియా కాంట్రాక్టు లేబర్ ఇంచార్జ్ బుర్ర తిరుపతి,సలీం, సురేష్, అనిల్, రియాజ్, జగదీష్, కుమార్ మరియు కార్మికులు పాల్గొన్నారు.



# సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

## -జిఎంలు నరేంద్ర, కొప్పుల

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి వ్యాప్తంగా ఈ నెల 23వ తేదీన నిర్వహించే సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆర్జీ-3, ఏపీఎ జిఎంలు నరేంద్ర సుధాకరరావు, కొప్పుల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై ఆర్జీ-3 %డ% ఏపీఎ ఏరియాలోని వివిధ గనుల, విభాగాల అధిపతులు, అధికారులతో ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు, ఏపీఎ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు జిఎం కార్యాలయం నందు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు వేడుకల ఏర్పాట్లపై పలు సలహాలు, సూచనలు తెలియజేసి, ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ పాలపర్తి ఎలీషా, ఏపీఎ ఎస్వోటు జిఎం డి.బైద్య, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ప్రాజెక్టు అధికారులు నలజాల రాధాకృష్ణ, కుర్మా రాజేందర్, సివిల్ డీజీఎం పద్మరాజు, ఐఈడీ డీజీఎం కాలెపు చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి లతో పాటు ఇతర విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు కార్మికుల సీఎంపిఎఫ్ లెక్కలు సరిచేసి ఇవ్వాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ లో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు సంబంధించిన సీఎం పిఎఫ్ లెక్కలు సరిచేసి ఇవ్వాలని సిఎంపిఎఫ్ కమిషనర్ హరి పచౌరి కి సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న వినతిపత్రం అందజేశారు. సింగరేణి సంస్థలో వివిధ విభాగాల్లో పని చేస్తున్నటువంటి కాంట్రాక్టు కార్మికులకు ప్రతి నెల వేతనంలో సీఎంపిఎఫ్ రికవరీ చేసి కార్మికుల యొక్క ఖాతాలో జమ చేస్తున్నటువంటి డబ్బులు కార్మికులకు రావలసిన అంత కాకుండా అతి తక్కువ గా మరియు కొంతమంది కార్మికులకు జీరోగా, మరి కొంతమంది కార్మికులకు జమ చిట్టీలు రాకపోవడం లాంటి విషయాలను సిఎంపిఎఫ్ కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. ఇట్టి విషయాన్ని సింగరేణి అధికారులతో మాట్లాడి సరి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది అదే విధంగా కార్మికుల యొక్క వివరాలను రాతపూర్వకంగా ఇవ్వాలని యూనియన్ నాయకులను సీఎంపిఎఫ్ కమిషనర్ కోరారు. ఇట్టి విషయాలన్నీ కూడా ఈ నెలలో పూర్తి చేయాలని తెలియజేయడం జరిగింది.





# నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలి

## -ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు


**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ లో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు అన్నారు. ఆర్జీ-3 ఏరియాలోని గనులకు సంబంధించి బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా పై ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు జిఎం కార్యాలయం నందు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గనుల అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించుటకు, అలాగే నిర్దేశించిన బొగ్గు రవాణా చేయడానికి అనుగుణంగా తమ వంతు కృషి చేస్తూ లక్ష్యాలను భద్రతతో సాధించాలన్నారు. అందుకు కావలసిన చర్యలను చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ పాలపర్తి ఎలీషా, ఎస్వోటు జీఎం గుంజపడుగు రఘుపతి, ప్రాజెక్టు అధికారులు నలజాల రాధాకృష్ణ, కుర్మా రాజేందర్, సిహెచ్ పి డీజీఎం కాశీ విశ్వేశ్వర రావు, ఐఈడీ డీజీఎం కాలెపు చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి లతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ ఆలయంలో హోమ పూజలు

## -నేడు ఎల్లమ్మ విగ్రహం ప్రతిష్ట

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని రాఘవపూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ ఆలయంలో హోమ పూజలు, గణపతి పూజలు అర్చకులు నిర్వహించారు. నేడు ఎల్లమ్మ విగ్రహం ప్రతిష్ట చేయనున్న నేపథ్యంలో గురువారం కలశ గణపతి పూజ ఆహ్వాన దేవత అర్చన యంత్ర జపం నిత్య హోమం కార్యక్రమాలు నిర్వహించారు .ఈ ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశం దంపతులు,, ఎంపీటీసీ శ్రీనివాస్ దంపతులు, గౌడ సంఘం అధ్యక్షులు దూలం సతీష్ దంపతులు, ఉపాధ్యక్షులు వెలిచాల ఆంజనేయులు దంపతులు, గౌడ సంఘం నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

# నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం పూర్తికావచ్చింది. ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్(ఉపాధి) నిధులు రూ.20 లక్షలు, గ్రామ పంచాయతీ నిధులతో ఈ భవనం నిర్మించామని సర్పంచ్ గంట పద్మ వెంకటరమణారెడ్డి తెలిపారు. త్వరలో ఈ భవనం ను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభిస్తామని ఆమె తెలిపారు.




# దేవునిపల్లి జాతర హుండీ లెక్కింపు

## - ఆదాయం 15.52లక్షలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని దేవుని పల్లి గ్రామంలో జరిగిన లక్ష్మీ నృసింహ స్వామి జాతరలో హుండీ లను ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్, ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ల సమక్షంలో గురువారం లెక్కింపు జరిపారు. భక్తులు వేసిన కానుకలు, హుండీ , టెండర్లు మరియు సేవ టికెట్ల ద్వారా రూ.15,53,935 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి శంకర్ తెలిపారు. టెండర్ల ద్వారా రూ 6, 78,750 , టికెట్ల ద్వారా రూ.2, 17, 684, హుండీ ద్వారా రూ.6, 56, 501 అలాగే మిశ్రమ బంగారం 300 మిల్లి గ్రాములు, వెండి 310గ్రాములు వచ్చినట్లు ఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రావిశెట్టి కొమురయ్య, సర్పంచ్ కిషన్, ఎంపీటీసీ పందిళ్ళ లక్ష్మయ్య, ఆలయ అర్చకులు నరసింహ చార్యులు, శ్రీకాంతాచార్యులు, పంచాయతీ కార్యదర్శి రవి, సిబ్బంది వున్నారు.



# కాంగ్రెస్ నాయకుల సంబురాలు

**సూర్య-పెద్దపల్లి టౌన్**

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుపొంది నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న రేవంత్ రెడ్డి మరియు పెద్దపల్లి నియోజకవర్గంలో చింతకుంట విజయ రమణారావు ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని జెండా చౌరస్తా వద్ద టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి, సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్, కౌన్సిలర్ లు బి. సంపత్, సుభాష్, కాంగ్రెస్ నాయకులు కొమ్ము శ్రీనివాస్ ఈర్ల స్వరూప, శ్రీకాంత్ ,వెంకటేష్ సర్వర్ ,తిరుపతి సురేందర్, కనకయ్య, శ్రీనివాస్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

## - లయన్ పూదరి దత్తాగౌడ్

**సూర్య-పెద్దపల్లి టౌన్02:**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని లయన్స్ విజన్ సెంటర్ సవేరా ఆప్టికల్స్ లో లయన్స్ క్లబ్ విజన్ కేర్ ఆధ్వర్యంలో నేత్రవైద్య సహాయకులు లయన్ అబ్దుల్ వాసే సహకారంతో ప్రతి గురువారం అత్యాధునిక పరికరాలతో ఉచితంగా కంటి పరీక్షలు విజయవంతంగా నిర్వహిస్తున్నామని,కంటిలో శుక్లాలు ఉన్నవారికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు రేకుర్తి కంటి ఆసుపత్రి కరీంనగర్ లో వైస్ ఛైర్మన్ లయన్ చిదుర సురేష్ సహకారంతో నిర్వహిస్తున్నామని,వారికి ఉచిత రవాణా భోజన వసతులు కల్పిస్తున్నామని లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ విజన్ కేర్ ఆక్టివిటీస్ డిస్ట్రిక్ట్ కమిటీ ఛైర్మన్ లయన్ పూదరి దత్తాగౌడ్ తెలిపారు. ఇప్పటి వరకు పెద్దపల్లి జిల్లాలోని వివిధ గ్రామాలనుండి 478 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించామన్నారు.ఈ అవకాశాన్ని పెద్దపల్లి జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



# ఏఐటీయూసీ యూనియన్ గెలుపుతోనే సింగరేణి మనుగడ సాధ్యం

## -యూనియన్ జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్ కుమార్

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ యూనియన్ గెలుపుతోనే సింగరేణి మనుగడ సాధ్యం అవుతుందని యూనియన్ జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్ కుమార్ అన్నారు. ఏపిఎ డివిజన్ అడ్రియాల గనిలో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ గేట్ మీటింగ్ కి ముఖ్య అతిథులుగా యూనియన్ జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్ కుమార్, సెంట్రల్ సెక్రటరీలు ప్రకాష్, జూపాక రామచందర్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవీరావు, ఆర్జీ-3 బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఆర్.సి రెడ్డి, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ సమ్మయ్య లు హాజరై మాట్లాడారు. సింగరేణి సంస్థలో ప్రస్తుతం ప్రతి కార్మికుడు అనుభవిస్తున్న హక్కులు ఏఐటియుసి పోరాటాల వల్లనే సాధ్యం అయ్యాయి అని గుర్తుచేశారు. ఇన్ని సంవత్సరాలు టీబీజీకేఎస్ నాయకులు యాజమాన్యంతో కుమ్మక్కై లాభాలలో ఉన్న సింగరేణి సంస్థను రాష్ట్ర ప్రభుత్వానికి దారాదత్తం చేసి కార్మికులకు అన్యాయం చేశారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా సింగరేణి కార్మికులు ఈ నిరంకుశ పాలన నుండి విముక్తి కోసం రానున్న గుర్తింపు సంఘం ఎన్నికలలో ఏఐటీయూసీ యూనియన్ ని గెలిపించాలని కోరారు.



సింగరేణి సంస్థలో ఏ హక్కులు సాధించాలన్న, సింగరేణి కి భవిష్యత్తు ఉండాలన్నా కార్మికులు తమ స్వాభిమానంతో ఉండాలన్న ఏఐటీయూసీ ని సింగరేణిలో గెలిపించుకోవాలని అన్నారు. అడ్రియాల గనిలో సూపర్వైజర్లకి మరియు టెక్నీషియాన్ లకి వెబ్ కౌన్సిలింగ్ ద్వారా ఓపెన్ కాస్ట్ లకి పంపించాలన్న, జనరల్ మజ్దూర్ లను ఓసీపీలకి పంపించాలన్న, కార్మికులకు ప్రాజెక్టు అలవెన్స్ ఇప్పంచాలన్న ఏఐటీయూసీ గెలుపు తోనే సాధ్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ రవికుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు మర్థ కిరణ్ కుమార్, రాజేష్, ఏ ఎల్ పి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కుమారస్వామి, ఏ ఎల్ పి అడ్వైజర్ అమిత్ ఆలీ, ఏరియా కాంట్రాక్టు లేబర్ ఇంచార్జ్ బుర్ర తిరుపతి,సలీం, సురేష్, అనిల్, రియాజ్, జగదీష్, కుమార్ మరియు కార్మికులు పాల్గొన్నారు.

# దేవునిపల్లి జాతర హుండీ లెక్కింపు

## - ఆదాయం 15.52లక్షలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మండలంలోని దేవుని పల్లి గ్రామంలో జరిగిన లక్ష్మీ నృసింహ స్వామి జాతరలో హుండీ లను ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్, ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ల సమక్షంలో గురువారం లెక్కింపు జరిపారు. భక్తులు వేసిన కానుకలు, హుండీ , టెండర్లు మరియు సేవ టిక్కెట్ల ద్వారా రూ.15,53,935 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి శంకర్ తెలిపారు. టెండర్ల ద్వారా రూ 6, 78,750 , టిక్కెట్ల ద్వారా రూ.2, 17, 684, హుండీ ద్వారా రూ.6, 56, 501 అలాగే మిశ్రమ బంగారం 300 మిల్లి గ్రాములు, వెండి 310గ్రాములు వచ్చినట్లు ఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రావిశెట్టి కొమురయ్య, సర్పంచ్ కిషన్, ఎంపీటీసీ పందిళ్ళ లక్ష్మయ్య, ఆలయ అర్చకులు నరసింహ చార్యులు, శ్రీకాంతాచార్యులు, పంచాయతీ కార్యదర్శి రవి, సిబ్బంది వున్నారు.

# కాంగ్రెస్ నాయకుల సంబురాలు

**సూర్య-పెద్దపల్లి టౌన్**

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుపొంది నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న రేవంత్ రెడ్డి మరియు పెద్దపల్లి నియోజకవర్గంలో చింతకుంట విజయ రమణారావు ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని జెండా చౌరస్తా వద్ద టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి, సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్, కౌన్సిలర్ లు బి. సంపత్, సుభాష్, కాంగ్రెస్ నాయకులు కొమ్ము శ్రీనివాస్ ఈర్ల స్వరూప, శ్రీకాంత్ ,వెంకటేష్ సర్వర్ ,తిరుపతి సురేందర్, కనకయ్య, శ్రీనివాస్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

## - లయన్ పూదరి దత్తాగౌడ్

**సూర్య-పెద్దపల్లి టౌన్**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని లయన్స్ విజన్ సెంటర్ సవేరా ఆప్టికల్స్ లో లయన్స్ క్లబ్ విజన్ కేర్ ఆధ్వర్యంలో నేత్రవైద్య సహాయకులు లయన్ అబ్దుల్ వాసే సహకారంతో ప్రతి గురువారం అత్యాధునిక పరికరాలతో ఉచితంగా కంటి పరీక్షలు విజయవంతంగా నిర్వహిస్తున్నామని,కంటిలో శుక్లాలు ఉన్నవారికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు రేకుర్తి కంటి ఆసుపత్రి కరీంనగర్ లో వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ సహకారంతో నిర్వహిస్తున్నామని,వారికి ఉచిత రవాణా భోజన వసతులు కల్పిస్తున్నామని లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ విజన్ కేర్ ఆక్టివిటీస్ డిస్ట్రిక్ట్ కమిటీ చైర్మన్ లయన్ పూదరి దత్తాగౌడ్ తెలిపారు. ఇప్పటి వరకు పెద్దపల్లి జిల్లాలోని వివిధ గ్రామాలనుండి 478 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించామన్నారు.ఈ అవకాశాన్ని పెద్దపల్లి జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# మధ్యాహ్న భోజన ప్లేట్ల వితరణ

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన ప్లేట్ల వితరణ చేశారు. గురువారం నారాయణపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన ప్లేట్ల ను జెల్ల తులసి దాస్, జెల్ల బాల నర్సయ్య లు వంద ప్లేట్ల వితరణ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ మాట్లాడుతూ... విద్యార్థులకు సహాయ సహకారం అందించటం సంతోషకరంగా ఉందని తెలిపారు. సమాజ భాగస్వామ్యమును సద్వినియోగం చేసుకొని, చదువులలో రాణించాలని తెలిపారు. తులసి దాస్, బాల నరసయ్యలను ఉపాధ్యాయ బృందం సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీఎం ప్రమాణ స్వీకారానికి తరలి వెళ్ళిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య బోయిన్ పల్లి**

తెలంగాణ సీఎం గా రేవంత్ రెడ్డి గురువారం ప్రమాణస్వీకారం సందర్భంగా మండలం నుండి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి వెళ్ళారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ట లచ్చయ్య ఏనుగుల కనుకయ్య బిసి సెల్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ఎండీ హుస్సేన్ కట్ట బాబు ఎండీ బాబు ఎండి రఫీ చింతలకోటి మహేష్ సావనపల్లి శంకర్ ఎర్ర రవి నాయకులు తదితరులు ఉన్నారు.

## స్వీట్లు పంపిణీ చేసిన మాజీ ఎంపిటిసి జనగామ రవి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన సందర్భంగా అనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీటీసీ జనగామ రవి మండల కేంద్రంలో సీట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పరిపాలనలోనే సబ్బండ వర్గాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో త్వరలోనే అమలు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి 12 వందల పై చీలుకు మెజార్టీ అందించిన గ్రామ ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశాడపు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో కుక్కల బెడద

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రం లోని కృష్ణానగర్ బైపాస్ రోడ్డులో కుక్కల బెడద తో నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బైపాస్ రోడ్ కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. నిత్యం ప్రజలు, కాలనీ వాసులు పనుల నిమిత్తం బయటికి వెళ్ళినపుడు కుక్కలు దాడులు చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలకు కాలినడకన వెళ్తున్న చిన్నారులకు ఎక్కువ ప్రమాదం పొంచి ఉందని ఆందోళనకు గురవుతున్నారు. అధికారులు స్పందించి కుక్కల బెడదను అరికట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# కోరుట్ల పట్టణంలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**సూర్య,కోరుట్ల టౌన్**

కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడంతో కోరుట్ల పట్టణంలో కాంగ్రెస్ అధ్వర్యంలో డైమండ్ రెస్టారెంట్ నుంచి ఫిల్టర్ బెడ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి టపాకాయలు కాలుస్తూ,రంగులు చల్లుకుంటూ డ్యాన్స్ లు చేసుకుంటూ,మిఠాయిలు పంచి పేడుతూ సంతోషం వ్యక్తం చేస్తూ వేడుకలు నిర్వహించుకోవడం జరిగింది. ఈ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన జువ్వాడి

**సూర్య- కోరుట్ల**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకేసీఆర్ అసమర్థ పాలన నుంచి విముక్తి లభించడం యావత్ తెలంగాణ జాతికి ఒక గొప్ప దినంగా వర్ణించడం జరిగింది. ఇన్ని రోజులు కేసీఆర్ పాలన అనేది అన్ని వర్గాల ప్రజలకు శాపంలా తయారైన విషయం తెలిసిందే. యావత్ తెలంగాణ జాతి ఆశీర్వాదంతో, దేశం కోసం గాంధీ నెహ్రూ కుటుంబాలు చేసిన త్యాగాలకు వారసత్వం అయినా తెలంగాణ తల్లి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ , కాంగ్రెస్ అద్యక్షులు ఖర్గే మద్దతుతో నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఎనుముల రేవంత్ రెడ్డికి , మంత్రివర్గానికి కృష్ణారావు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డైమండ్ రెస్టారెంట్ నుండి ఫిల్టర్ బెడ్ వరకు భారీ బైక్ ర్యాలీను నిర్వహించి టపాకాయలు కాలుస్తూ మిఠాయిలు పంచి పెడుతూ వేడుకలు నాయకులు కార్యకర్తలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, కొంతం రాజం ,నీ మూరి భూమయ్య, రఫీ యుద్దీన్ ,రషీద్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందించడం శుభపరిణామం

## - ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**సూర్య, రాయికల్**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులోకి మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం వైద్యులు ముందుకు రావడం శుభ పరిణామం అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.రాయికల్ పట్టణం లో సత్య హాస్పిటల్ జనరల్,ఎమర్జెన్సీ మరియు పిల్లల హాస్పిటల్ ను జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్ గురువారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు,వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ మారం పల్లి రాణి సాయికుమార్,పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు కోల శ్రీనివాస్, కౌన్సిలర్ లు,కో ఆప్షన్ సభ్యులు,సర్పంచ్ లు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# నేడు పొలాస ఆలయంలో కుంకుమార్చన

**సూర్య జగిత్యాల**

జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని 108 శ్రీచక్ర సహిత లాలితమత ఆలయంలో నేడు మహిళలచే కుంకుమార్చన కార్యక్రమం ఉంటుందని ఆలయ ఫౌండరీ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం10 గంటలకు లాలితమత దేవాలయంలో మహిళలు లలితా సహస్రనామ పారాయణం చేస్తారని స్వరూప వివరించారు. అలాగే ఉదయం 11 గంటలకు ఆలయంలో ప్రతిష్ఠించిన 108 శ్రీ చక్రాలకు సుహాసినిలు కుంకుమ పూజలు చేస్తారని, అనంతరం పాల్గొన్న భక్తులకు అన్నదానం ఉంటుందని ఆమె చెప్పారు. భగవత్ బంధువులందరు హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని స్వరూప కోరారు.

# టిఆర్టిఎఫ్ కోరుట్ల మండల అధ్యక్షుడిగా గంగుల రణధీర్

**సూర్య- కోరుట్ల**

తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టిఆర్టిఎఫ్) కోరుట్ల మండల శాఖ సర్వసభ్య సమావేశంలో గురువారం టిఆర్టిఎఫ్ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల పరిశీలకులు భేతి సాయి కృష్ణ, రంగు రమేష్ లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ నూతన కార్యవర్గ అధ్యక్షుడిగా గంగుల రణధీర్, ప్రధాన కార్యదర్శిగా యం.లక్ష్మీ కాంతం ఉపాధ్యక్షులుగా జి.భూమేశ్వర్, జి.శ్రీలలిత, అసోసియేట్ అధ్యక్షులుగా ఎం.సత్యనారాయణ, సహాయ కార్యదర్శులుగా డి.రాజేందర్, ఎ.సరళ, యన్.భవాని, తూడూరి సతీష్ గౌడ్, గోరుమంతుల మూర్తి, ఆర్.పవన్ కుమార్, సి.రాజగంగారాం, కోరుట్ల రాజ్ కుమార్ లు ఎన్నికయ్యారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల హామీలను అమలు చేయాలి

## - ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**సూర్య, రాయికల్**

నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను తక్షణమే అమలు చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆరు గ్యారంటీ ల పై బాండ్ పేపర్ రాసి దేవుని వద్ద పెట్టడం జరిగిందని,కాంగ్రెస్ 6 గ్యారంటీలు అమలు తక్షణమే అమలు చేయాలని ఆయన అన్నారు. ఆర్ గ్యారంటీల కార్యక్రమంలో భాగంగా రు.500 కే సిలిండర్,బస్ లో మహిళల కు ఉచిత ప్రయాణం అమలు చేయాలన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తహసిల్,నీటి పన్ను వసూలు చేస్తే,తెలంగాణ సర్కార్ రైతు బందు ఇచ్చిందన్నారు.కౌలు రైతులకు 12 వేలు,రైతులకు 15 వేలు,వడ్ల పై క్వింటాల్ కి 500 అదనంగా మద్దతు దర ఇస్తానని అన్నారని,జగిత్యాల లో రాహుల్ సభలో జీవన్ రెడ్డి అన్ని పంటలకు మద్దతు ధర ఇస్తామని చెప్పారని గుర్తు చేశారు.గతంలో కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోతల విషయం అందరికీ తెలుసునని,గృహ జ్యోతి పథకం లో భాగంగా ప్రతి ఇంటికి 200 యూనిట్ల లోపు ఉచిత కరెంట్ ఇస్తామని ఇచ్చిన హామీ వెంటనే అమలు చేయాలన్నారు.2004 నుండి 2014 వరకు 10 ఏళ్ల లో అందరికి ఇందిరమ్మ ఇండ్ల ను ఇస్తే,బి అర్ ఎస్ కు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు



ఇచ్చే అవకాశం ఉండేది కాదని అన్నారు.ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలం,5 లక్షల ఇంటి నిర్మాణానికి మంజూరు చేస్తాం అన్నారు.యువ వికాసం లో బాగంగా 5 లక్షలు, ప్రతి మండలానికి ఇంటర్ నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు.చత్తీస్ ఘడ్ లో కాంగ్రెస్ ను నమ్మక కాంగ్రెస్ పార్టీ నీ గోదావరి లో ముంచారు.కళ్యాణ లక్ష్మి 1 లక్ష తో పాటు తులం బంగారం ఇస్తామని జీవన్ రెడ్డి అన్నారని,రుజువు కూడా ఉందని,పెళ్లి లు అవుతున్నాయి ఎప్పుడు ఇస్తారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రజల కోసం 6 గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ,తెలంగాణ ప్రజలు పథకాలు అమలు కాకుంటే ఊరుకునే పరిస్థితి ఉండదని,ప్రజల పక్షాన నిరంతరం కొట్లాడతామని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి వర్గానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.జీవన్ రెడ్డి కి ప్రశ్నించే నైతిక హక్కు లేదని, ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు.రూ 500 చొప్పున ప్రతి క్వింటాల్ కి బోనస్ ఇవ్వాలని,లేకుంటే నైతిక బాధ్యత వహిస్తూ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హను మండ్లు,వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి అచ్యుత రావు,మార్కెట్ ఛైర్మెన్ రాణి సాయికుమార్,పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ ఉదయ శ్రీ,కౌన్సిలర్ లు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.






## మధ్యాహ్నా భోజన ప్లేట్ల వితరణ

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్నా భోజన ప్లేట్ల వితరణ చేశారు. గురువారం నారాయణపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్నా భోజన ప్లేట్ల ను జెల్ల తులసి దాస్, జెల్ల బాల నర్సయ్య లు వంద ప్లేట్ల వితరణ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ మాట్లాడుతూ... విద్యార్థులకు సహాయ సహకారం అందించటం సంతోషకరంగా ఉందని తెలిపారు. సమాజ భాగస్వామ్యమును సద్వినియోగం చేసుకొని, చదువులలో రాణించాలని తెలిపారు. తులసి దాస్, బాల నరసయ్యలను ఉపాధ్యాయ బృందం సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## సీఎం ప్రమాణ స్వీకారానికి బయలుదేరిన నాయకులు

**సూర్య మేడిపల్లి/బీమారం**

మేడిపల్లి, బీమారం రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ లు ఏనుగు రమేష్ రెడ్డి,సింగిరెడ్డి నరేష్ రెడ్డి ల ఆధ్వర్యంలో గురువారం రోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హైదరాబాద్ లోని ఎల్ బీ స్టేడియం లో జరిగే ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి పలువురు మంత్రుల ప్రమాణ స్వీకార కార్ర్యమానికి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముందుగా ఎల్ బీ స్టేడియంలో వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను కలిసి అభినందనలు తెలియ జేశారు.అనంతరం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని తిలకించారు. ఈకార్యక్రమంలో నాయకులు ఊరుమడ్ల లక్ష్మన్, నీరటి మల్లేశం,దుంపేట లక్ష్మి నర్సయ్య,పుప్పాల కొమురయ్య,ఎం డీ సయ్యద్, దాసరి గణేష్,మిట్టపెల్లి రాజారెడ్డి,మొగుళ్ళ మధు,బొడ్డు దామోదర్,తుణికి ఆదిరెడ్డి, కారుకురి శ్రీనివాస్,బొప్పర తిరుపతి,మార్గం నర్సారెడ్డి,శ్రీపతి దామోదర్,బద్దం రాజేందర్ రెడ్డి,ఉరుమడ్ల నర్సయ్య,దాసరి శంకర్, చేపూరి నాగరాజు, తేలు నరేష్,బాషా బాయ్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగిత్యాలలో కుక్కల బెడద

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రం లోని కృష్ణానగర్ బైపాస్ రోడ్డులో కుక్కల బెడద తో నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బైపాస్ రోడ్ కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. నిత్యం ప్రజలు, కాలనీ వాసులు పనుల నిమిత్తం బయటికి వెళ్ళినపుడు కుక్కలు దాడులు చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలకు కాలినడకన వెళ్తున్న చిన్నారులకు ఎక్కువ ప్రమాదం పొంచి ఉందని ఆందోళనకు గురవుతున్నారు. అధికారులు స్పందించి కుక్కల బెడదను అరికట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.





## ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

**సూర్య కోరుట్ల టౌన్:**

పట్టణానికి చెందిన అల్లె నారాయణ గురు స్వామి 18 వ సారి మాల సందర్భంగా గురువారం పాలేపు రాము వైదిక నిర్వహణలో వేదం మంత్రోచ్ఛరణలతో అయ్యప్ప స్వామి మహా పడి పూజ అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప ఆలయ గౌరవ అధ్యక్షులు చిదురాల నారాయణ గురు స్వామి చేతుల మీదుగా అల్లె నారాయణ గురు స్వామికి నారీ కేలము, ధర్మ దండాన్ని అందించారు. ఉదయము గణపతి, సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేక పూజలు, పంచామృతాలతో స్వామి వార్లకు అభిషేకాలు నిర్వహించి. అనంతరం అయ్యప్ప స్వాముల భజనలతో కాలనీ మారుమ్రోగింది. ఈ పడి పూజలో అయ్యప్ప అధ్యక్షులు అంబటి శ్రీనివాస్,మాజీ అధ్యక్షులు గండ్ర రాజేందర్ రావు, గురు స్వాములు దగ్గుల నర్సయ్య, నీలకంఠం శ్రీనివాస్ రాజు, ముదుల్కర్ శ్రీనివాస్, ఎక్కల్ దేవి బాలాజీ దామోదర్, బోగ అజయ్,గట్ల ఆనంద్,పిన్నంశెట్టి మధు తదితర స్వాములు పూజలో పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు పట్ల నాయకుల సంబరాలు

**సూర్య, రాయికల్**

ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి నూతన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం పట్ల పట్టణంతోపాటు వివిధ గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున సంబరాలు జరిపారు.ఈ సందర్భంగా నాయకులు గ్రామాలలో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహిస్తూ,టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేపట్టి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం ప్రమాణ స్వీకారానికి తరలి వెళ్ళిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య బోయిన్ పల్లి**

తెలంగాణ సీఎం గా రేవంత్ రెడ్డి గురువారం ప్రమాణస్వీకారం సందర్భంగా మండలం నుండి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి వెళ్ళారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ట లచ్చయ్య ఏనుగుల కనుకయ్య బిసి సెల్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ఎండీ హుస్సేన్ కట్ట బాబు ఎండీ బాబు ఎండి రఫీ చింతలకోటి మహేష్ సావనపల్లి శంకర్ ఎర్ర రవి నాయకులు తదితరులు ఉన్నారు.

## స్వీట్లు పంపిణీ చేసిన మాజీ ఎంపిటిసి జనగామ రవి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన సందర్భంగా అనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీటీసీ జనగామ రవి మండల కేంద్రంలో సీట్ల పంపిణీ



చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పరిపాలనలోనే సబ్బండ వర్గాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో త్వరలోనే అమలు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి 12 వందల పై చీలుకు మెజార్టీ అందించిన గ్రామ ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశాడపు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

